క్లుప్తంగా

విరాళాలతో పేద మహిళకు ఇంటి నిర్మాణం



పాలకుర్తి : మండలంలోని వావిలాల గ్రామానికి చెందిన పేదరాలు చిప్పల సోమక్కకు గ్రామస్తులు విరాళాలు సేకరించి ఇంటి నిర్మించి ఇచ్చారు. గ్రామానికి చెందిన ఆర్టీఓ గంట రవికుమార్ రూ.1.10 లక్షలు విరాళం ఇవ్వగా మరో రూ.30 వేలను ఇతరుల నుంచి గ్రామస్తులు సేకరించి ఇంటిని నిర్మింపజేశారు. యువకులు నిర్మాణంలో భాగస్వాములయ్యారు. నేడు (శనివారం) ఇంటి ప్రారంభ కార్యక్రమం ఉంటుందని గ్రామస్తులు చెప్పారు.

జమ, ఖర్చుల నమోదు తప్పనిసరి



బచ్చన్నపేట : గ్రామ పంచాయతీ రికార్డులలో జమ, ఖర్చుల నమోదు తప్పనిసరి అని పంచాయతీ కార్యదర్శులకు ఎంపీడీఓ రఘురామ కృష్ణ స్పష్టం చేశారు. మండలంలోని బండనాగారంలో శుక్రవారం ఆయన పర్యటించారు. పల్లె ప్రగతి పనులను పరిశీలించారు. జీపీ రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం మాట్లాడారు. గ్రామస్తులు ఇళ్లలోని చెత్తను పంచాయతీ ట్రాక్టర్లలో వేసేలా అవగాహన కల్పించాలని చెప్పారు. ప్రతీ ఒక్కరు వ్యక్తిగత, పరిసరాల శుభ్రత పాటించేలా ప్రజలను చైతన్యవంతం చేయాలని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ కవిత, పంచాయతీ కార్యదర్శి భరత్, తదితరులు పాల్గొన్నారు.

కులవృత్తులకు ప్రాధాన్యం



బచ్చన్నపేట : బీఆర్ఎస్ పాలనలో కులవృత్తులకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు మండలంలోని కొన్నె గ్రామ సర్పంచ్ వేముల వెంకట్‌గౌడ్ తెలిపారు. మండలంలోని కొన్నె, పడమటి చెరువుల్లో రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీపై అందించిన చేప పిల్లలను సర్పంచ్ శుక్రవారం వదిలి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం మత్స్య కార్మికులకు అండగా ఉంటోందని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మల్ల నర్సమ్మ, నాయకులు కొప్పురపు సిద్దారెడ్డి, భాస్కర్, వెంకటేష్, వెంకట్, బాలరాజు, కనుకయ్య, మహేష్, బిక్షపతి, రామచంద్రం, శ్రీను, నర్సింహులు, గణేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బాలలకు దుస్తుల పంపిణీ



లింగాలఘణపురం : మండలంలోని చిక్కులోనిగూడెంలోని పేద బాలలకు లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ అధ్యక్షుడు డాక్టర్ మాచర్ల భిక్షపతి చేతుల మీదుగా శుక్రవారం దుస్తులు పంపిణీ చేశారు. జనగామకు చెందిన చందా నర్సింహరాములు జ్ఞాపకార్థం ఆయన కొడుకైన లయన్స్ క్లబ్ సభ్యుడు ప్రభాకర్ బట్టలు అందజేసినట్టు తెలిపారు. బాలలు క్రమశిక్షణతో చదువుకుని ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. బాలలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో క్లబ్ జోన్ చైర్మన్ జైన రమేష్, కావ్య, వెంకటేశ్, ఉపాధ్యాయులు కృష్ణ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

నిర్భయంగా ఓటేయాలి



బచ్చన్నపేట : రానున్న ఎన్నికల్లో ప్రజలు నిర్భయంగా ఓటేయాలని తహసీల్దార్ విశాలాక్ష్మి కోరారు. మండలంలోని ఆలింపూర్, పడమటి కేశ్వాపూర్, గంగాపూర్, నాగిరెడ్డిపల్లి గ్రామాల్లో ఓటు హక్కు వినియోగంపై ప్రజలకు శుక్రవారం ఆమె అవగాహన కల్పించి మాట్లాడారు. ఓటు ఆవశ్యకతను అర్థం చేసుకోవాలని సూచించారు. 18 ఏళ్ల వయస్సు కలిగిన ప్రతీ ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో బీఎల్‌ఓలు, తదితరులు పాల్గొన్నారు.

ఇంజనీర్ల సేవలు కీలకం



జనగామ రూరల్ : సమావేశంలో మాట్లాడుతున్న సీఈ లలిత

జనగామ రూరల్ : దేశాభివృద్ధిలో ఇంజనీర్ల సేవలు కీలకంగా నిలుస్తాయని భువనగిరి, మహబూబాబాద్ సర్కిల్ చీఫ్ ఇంజనీర్ (సీఈ) గార లలిత తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఇంజనీరింగ్ శాఖ కార్యనిర్వాహక కార్యాలయంలో ఇంజనీర్స్ డే కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం సీఈ లలిత మాట్లాడారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య దేశానికి అందించిన సేవలు మరువలేనివని కొనియాడారు. కార్యక్రమంలో ఇంజనీర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కరుణాకర్, జిల్లా కార్యనిర్వాహణాధికారి శ్రీనివాస్, సూపరింటెండెంట్ కృష్ణయ్య, మిషన్ భగీరథ భువనగిరి సబ్ డివిజన్ ఇంజనీర్ సంపత్‌కుమార్, జనగామ సబ్ డివిజన్ అధికారి అనిల్ పాల్గొన్నారు.

ఆదిత్య ఐటీఐలో ఇంజనీర్స్ డే

స్టేషన్‌ఘన్‌పూర్ : శివునిపల్లిలోని ఆదిత్య ఐటీఐలో ఇంజనీర్స్ డే నిర్వహించారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం ఐటీఐ చైర్మన్ చంద్రశేఖర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో పంచాయతీ రాజ్ ఏఈఈ నాగభూషణం మాట్లాడారు. ఇంజనీర్స్ డే ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఏఈఈలు ప్రదీప్, బాబురావు, డైరెక్టర్ పీవీ.రావు, శ్రీనివాసులు, కరస్పాండెంట్ సునిత, శ్రీమానుంజయ్, ప్రిన్సిపాల్ రాజేశ్వర్‌రావు పాల్గొన్నారు.



స్టేషన్ ఘన్‌పూర్ : నివాళులర్పిస్తున్న చైర్మన్ చంద్రశేఖర్, ఏఈఈ నాగభూషణం, తదితరులు

కేసీఆర్ పోవాలి.. బీజేపీ రావాలి

- సీనియర్ నేతలు నర్సయ్యగౌడ్, విజయరామారావు, ధర్మారావు



రఘునాథపల్లి : నాయకులతో కిషన్‌రెడ్డి

రఘునాథపల్లి : 'రాష్ట్రంలో కేసీఆర్ పోవాలి.. బీజేపీ రావాలి..' అని ఆ పార్టీ సీనియర్ నేతలు బూర నర్సయ్య గౌడ్, గుండె విజయరామారావు, మార్తినేని ధర్మారావు ఆకాంక్షించారు. ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి చేపట్టిన ర్యాలీ పరకాలకు వెళ్తున్న క్రమంలో మండలంలోని నిడిగొండలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కాగా కిషన్‌రెడ్డి గొంతు సమస్యతో ఇబ్బంది పడుతుండగా సమావేశాన్ని ఉద్దేశించి నర్సయ్య, విజయరామారావు, ధర్మారావు మాట్లాడారు. అరాచక, అవినీతి మయమైన కల్వకుంట్ల కుటుంబ పాలన నుంచి తెలంగాణకు విముక్తి కల్పించే దిశగా పార్టీ పోరాడుతోందని చెప్పారు. మండల కేంద్రంలో చేపట్టిన ఫోర్‌లైన్ విస్తరణలో యూటర్న్‌లు ఏర్పాటు చేయించాలని కోరుతూ కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డికి స్థానిక వ్యాపారస్తులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంతరెడ్డి, నాయకులు కేవీఎల్ఎన్.రెడ్డి, సుభాష్, తదితరులు పాల్గొన్నారు.

జనగామలో ఘనస్వాగతం

జనగామ రూరల్ : కిషన్‌రెడ్డికి పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంత్‌రెడ్డి ఆధ్వర్యంలో పెంబర్తి వద్ద ఘనస్వాగతం పలికారు. జనగామ చౌరస్తా వద్దకు చేరుకోగా కిషన్‌రెడ్డిని దశమంత్‌రెడ్డి సన్మానించారు. కార్యక్రమంలో ఉడుగుల రమేష్, శివరాజ్ యాదవ్, బల్లా శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

కిషన్‌రెడ్డికి సన్మానం

స్టేషన్‌ఘన్‌పూర్ : కిషన్‌రెడ్డిని రాష్ట్ర నాయకుడు బొజ్జపల్లి సుభాష్ ఆధ్వర్యంలో శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు యుగేందర్ రెడ్డి, ప్రదీప్, కార్తీక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అవగాహనతోనే ఆరోగ్య పరిరక్షణ

లింగాలఘణపురం : అవగాహన ద్వారానే ఆరోగ్య పరిరక్షణకు బాటలు పడతాయని ఎంపీపీ జయశ్రీ తెలిపారు. మండల కేంద్రంలోని నెల్లుట్ల కేబీఆర్ ఫంక్షన్ హాలులో శుక్రవారం నిర్వహించిన పోషణ మాసోత్సవానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామాల్లో అంగన్‌వాడీ, ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అందిస్తున్న సేవలు అభినందనీయమని చెప్పారు. చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని కోరారు. సామూహిక సీమంతాలు, అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ వినయలత, పటేల్‌గూడెం సర్పంచ్ దేవేంద్ర, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు సావిత్రి, హంసమ్మ, తదితరులు పాల్గొన్నారు.

నర్మెట : మండలంలోని మచ్చుపహాడ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సునీతాదేవి మాట్లాడారు. చిన్నారులకు అన్నప్రాసన, అక్షరభాస్యం చేయించారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ రాధిక, ఆయాలు, తదితరులు పాల్గొన్నారు.



లింగాల ఘణపురం : గర్భిణులకు సీమంతం చేస్తున్న ఎంపీపీ జయశ్రీ, తదితరులు

దేవరుప్పుల : మండలంలోని ధర్మాపురం పరిధిలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లు పోషణ మాసోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ వద్ద సర్పంచ్ బజ్జూరి అశోక్ మాట్లాడారు. చిన్నారులకు అన్నప్రాసనం, అక్షరభ్యాసం చేయించి పౌష్టికాహారం తెలిపేలా ముగ్గుల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఉపేందర్, అంగన్‌వాడీ టీచర్లు పద్మ, రామతార, కనకలక్ష్మీ, యాదమ్మ, ఐకెపీ వీఓఏ అశ్వినీ, మహిళ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

బచ్చన్నపేట : మండలంలోని నక్కవానిగూడెం, కొడవటూరు గ్రామాల్లో పోషణ మాసం నిర్వహించారు. అన్నప్రాసన, అక్షరభాస్యం చేయించారు.

కాంగ్రెస్‌లోకి బీఆర్ఎస్ ఎంపీటీసీ



రఘునాథపల్లి: మండలం పరిధి గిద్దబండతండాకు చెందిన మేకలగట్టు బీఆర్ఎస్ ఎంపీటీసీ బానోతు భిక్షపతినాయక్ కాంగ్రెస్‌లో చేరాడు. గతంలో కాంగ్రెస్ పార్టీలో ఉన్న ఆయన తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో బీఆర్ఎస్‌లో చేరారు. నాయకుల వైఖరితో కొన్నాళ్లుగా స్తబ్దుగా ఉన్న భిక్షపతినాయక్ శుక్రవారం పీసీసీ మాజీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య, నియోజకవర్గ ఇన్‌చార్జ్ సింగపురం ఇందరి సమక్షంలో సొంతగూటికి చేరారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు లింగాల జగదీష్‌చందర్‌రెడ్డి, కోళ్ల రవిగౌడ్, గాదె రమేష్, లింగాల సుభాష్‌చందర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓబీసీలో చేర్చాలని రాష్ట్రపతికి వినతి



పాలకుర్తి టౌన్ : వీరశైవ లింగాయత్ లింగ బలిజ కులస్తులను ఓబీసీలో చేర్చాలని కోరుతూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమేశ్వర్ ఆధ్వర్యంలోని బృందం శుక్రవారం వినతిపత్రం అందజేసింది. అనంతరం సోమేశ్వర్ మాట్లాడారు. తెలంగాణలోని వీరశైవ లింగాయత్ బలిజలను 2009లో నమోదు చేశారని తెలిపారు. కేంద్ర స్థాయిలో ఓబీసీ జాబితాలో లేకపోవడంతో విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కోల్పోతున్నామని చెప్పారు. రాష్ట్రపతికి జ్ఞాపిక అందజేశారు.

రెండు ప్యానళ్లుగా యాదవ సంఘం

- 19న ఎన్నిక

చిల్పూరు : మండలంలోని కృష్ణాజీగూడెంలో గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం సొసైటీ ఎన్నికల కోసం డీసీసీ అధికారులు శుక్రవారం ఏర్పాట్లు చేయగా సంఘంలో రాజకీయాలు తలెత్తి రెండు ప్యానళ్లుగా విడిపోయారు. దీంతో ఈనెల 19న ఓటింగ్ నిర్వహిస్తామని అధికారి వేముల వేణుగోపాల్ ప్రకటించారు. సంఘంలో 308 మంది ఓటర్లుండగా ప్రస్తుతం 270 మంది సభ్యత్వం పొందారు. సొసైటీలో 7గురితో కార్యవర్గాన్ని, అందులోంచి చైర్మన్‌గా ఎన్నుకుంటారు. మూడ్రోజులుగా అధికారులు ఎన్నికల కసరత్తు ప్రారంభించారు. శుక్రవారం ఏకగ్రీవం అవుతుందనుకోగా సీపీఎం, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య తేడా రావడంతో రెండు ప్యానళ్లుగా విడిపోయారు. సీపీఎం నాయకుడు సాదం రమేష్ సూచించిన ఉడుత రవీందర్ ప్యానల్‌లో సంగి రాజు, సాదం పరమేష్, సాదం రాజు, కరకంటి రాజు, ముడికె రజిత, సాదం యాదమ్మ ఉండగా బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎంపీటీసీ సాదం నర్సింహులు, మాజీ సర్పంచ్ సాదం వెంకటయ్య, సందుల బీమయ్య సూచించిన రఘుకుమార్ ప్యానల్‌లో కొత్తగొల్ల భీమయ్య, సాదం లింగం, సాదం రాములు, గద్ద నాగరాజు, సాదం యాదమ్మ, యాదనాల యాదమ్మ ఉన్నారు. గ్రామంలో ఎన్నికల ప్రచార హోరు నెలకొంది.



నామినేషన్ ఫామ్ అందజేస్తున్న భీమయ్య

17న 'సాయుధ పోరాట' ముగింపు సభ

జనగామ రూరల్ : ఈనెల 17న జిల్లా కేంద్రంలో తెలంగాణ రైతాంగ సాయుద పోరాట వారోత్సవాల ముగింపు సభ నిర్వహించనున్నట్టు సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి తెలిపారు. పట్టణంలోని ఐలమ్మ నగర్‌లో ఆ పార్టీ జెండాను శుక్రవారం ఆయన ఆవిష్కరించారు. అనంతరం అక్కడి నుంచి సూర్యాపేట రోడ్డులోని నల్ల నర్సింహులు విగ్రహం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కనకారెడ్డి మాట్లాడారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ప్రాధాన్యాన్ని వివరించారు. ముగింపు సభను విజయవంతం చేయాలని కోరారు. బీజేపీ చరిత్రను వక్రీకరిస్తోందని విమర్శించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, నాయకులు వెంకట మల్లయ్య, మిట్యా నాయక్, ధర్మభిక్షం, తదితరులు పాల్గొన్నారు.

జఫర్‌గఢ్ : మండల కేంద్రంలో బైక్ ర్యాలీని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు రాపర్తి సోమయ్య ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు కాట సుధాకర్, గుండెబోయిన రాజు, యాతం సమ్మయ్య, యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.



జనగామ రూరల్: జెండా ఆవిష్కరిస్తున్న కనకారెడ్డి

తరిగొప్పుల : ఈనెల 17న జనగామలో తలపెట్టిన సభను జయప్రదం చేయాలని సీపీఎం నాయకుడు యోహాన్ కోరారు. కార్యక్రమంలో బుచ్చయ్య, శ్రీనివాస్, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

బచ్చన్నపేట : మండలంలోని కేసిరెడ్డిపల్లిలో అమరుల స్తూపానికి సీపీఎం మండల కార్యదర్శి బెలకొండ వెంకటేష్ నివాళులర్పించి మాట్లాడారు. సాయుధ పోరాట వారోత్సవాల సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు రవీందర్, బలరాములు, బుచ్చిరెడ్డి, అశోక్, సిద్దులు తదితరులు పాల్గొన్నారు.

పల్లెల అభివృద్ధిలో అధికారులు కీలకం

చిల్పూరు : పల్లెల అభివృద్ధిలో అధికారులు కీలకమని ఎంపీపీ బొమ్మిశెట్టి సరిత తెలిపారు. అధికారులు మరింత శ్రద్ధ వహించాలని ఆమె కోరారు. మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశానికి ఎంపీపీ సరిత అధ్యక్షత వహించి వహించగా అధికారులు నివేదికలు చదివి వినిపించారు. చిన్నపెండ్యాల నుంచి తరిగొప్పుల వెళ్లే ఆర్టీసీ బస్సులు మండల కేంద్రంలో ఆగకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని చిల్పూరు సర్పంచ్ ఉద్దెమారి రాజ్‌కుమార్ సభ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సమస్యను విషయాన్ని ప్రతీ సర్వసభ్య సమావేశంలో లేవనెత్తుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. అనంతరం ఎంపీపీ సరిత, ఎంపీడీఓ వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడారు. సమస్యను జిల్లాకు, ఆర్టీసీ ఉన్నతాధికారులకు వివరించి పరిష్కార దిశగా కృషి చేస్తామని చెప్పారు. సమావేశంలో వైస్ ఎంపీపీ భూక్య సరిత, తహసీల్దార్ సరస్వతి, ఎంపీటీసీలు సాదం నర్సింహులు, కంకటి రవీందర్, మునిపల్లి సుధాకర్, తాళ్లపల్లి ఉమ, ఐకేపీ ఏపీయం రమేష్‌కుమార్, ఉపాధి హామీ ఏపీఓ మోహన్‌రావు, ట్రాన్స్‌కో ఏఈ రమేష్, పీఆర్ ఏఈ సురేష్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ దూలమ్మ, ఏఈఓ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ సరిత

ఎస్సీ వర్గీకరణపై నిర్లక్ష్యం తగదు



జనగామ రూరల్ : దీక్షను ఉద్దేశించి మాట్లాడుతున్న డాక్టర్ లక్ష్మీనారాయణనాయక్

జనగామ రూరల్ : ఎస్సీ వర్గీకరణ పట్ల కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన దీక్ష శుక్రవారం 7వ రోజుకు చేరుకోగా ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రస్తుత పార్లమెంటరీ సమావేశాల్లోనే బిల్లు పెట్టి ఆమోదించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు మధు, నిర్మల భాస్కర్, మహేష్, రాజశేఖర్, కిషోర్, అంజయ్య, శ్రవణ్, కరుణాకర్, అనిల్, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు చొరవ చూపండి

రఘునాథపల్లి : ఈనెల 18 నుంచి జరిగే పార్లమెంటరీ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి అమోదించేందుకు చొరవ చూపాలని కేంద్ర ప్రభుత్వాన్ని మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా ఇన్‌చార్జ్ మడిపల్లి శ్యామ్ డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద చేపట్టిన రిలే నిరహార దీక్ష శుక్రవారం మూడో రోజుకు చేరుకుంది. దీక్షలో ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షుడు కొయ్యడ మల్లేష్, నాయకులు దర్శనాల రవి, మచ్చ అబ్బయ్య, సుంచు సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

దీక్షకు కాంగ్రెస్ సంఘీభావం

స్టేషన్‌ఘన్‌పూర్ : మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షకు కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం సంఘీభావం తెలిపారు. దీక్షకు మండల ఇన్‌చార్జ్ గాదె శ్రీధర్ అధ్యక్షత వహించగా నలిమెల నాగరాజు, గుర్రం అశోక్, నవీన్, శ్రీనివాస్, హరినాథ్, వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు చింత జ్యోష్ణ, నలిమెల ఏలియా, శ్రీనివాస్, వసంత్, చేపూరి రాజశేఖర్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ముగిసిన శ్రావణ మాసోత్సవాలు



పాలకుర్తి టౌన్ : మండల కేంద్రంలోని శ్రీసోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో శ్రావణ మాసోత్సవాలు పూర్ణాహుతితో శుక్రవారం ముగిశాయి. తొలుత ఆలయంలో చండిక అమ్మవారికి పంచామృత అభిషేకం, శ్రీసూక్త పూజా విధానము, లలితా సహస్ర నామం, చండి హవనము, బిల్వార్చన, పరివార దేవత హవనములు, మహా అన్నపూజ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, ఈఓ లక్ష్మీప్రసన్న పాల్గొన్నారు.

జనగామ సభకు తరలిన శ్రేణులు



నెట్‌వర్క్ : జనగామలో తలపెట్టిన వైద్య కళాశాల ప్రారంభం, బహిరంగ సభకు స్టేషన్‌ఘన్‌పూర్, బచ్చన్నపేట, జఫర్‌గఢ్, నర్మెట మండలాల నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బైక్‌ర్యాలీగా తరలివెళ్లారు. స్టేషన్ ఘన్‌పూర్ నుంచి కడియం వర్గీయులు, బీఆర్ఎస్ నాయకులు వెళ్లారు.

బీఆర్ఎస్ నాయకుడికి మంత్రి పరామర్శ



దేవరుప్పుల : మండలంలోని కడవెండి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కత్తుల సుధాకర్‌ను అతడి నాయినమ్మ నర్సమ్మ మృతి చెందిన క్రమంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పరామర్శించారు. తొలుత నర్సమ్మ మృతదేహానికి మంత్రి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు పల్లా సుందర్‌రామిరెడ్డి, జెరిపోతుల సాయిలు, హన్మంతు, తాటిపెల్లి మహేష్, లీనారెడ్డి, రత్నాకర్ రెడ్డి, పడమటింటి కొమురయ్య మదార్, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

చిల్పూరు గుట్టలో..

చిల్పూరు : చిల్పూరుగుట్టకు చెందిన ఎల్లమ్మ ఆలయ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ నాయకుడు నారగోని రాజును అతడి తండ్రి మల్లయ్య ఇటీవల మృతి చెందిన క్రమంలో ఎమ్మెల్సీ కడియం శ్రీహరి శుక్రవారం పరామర్శించారు. కార్యక్రమంలో ఎంపీపీ బొమ్మిశెట్టి సరిత బాలరాజు, సర్పంచ్‌లు రాజ్‌కుమార్, లింగారెడ్డి, నాయకులు నరేందర్‌రెడ్డి, బ్రహ్మారెడ్డి, మాచర్ల స్వామి, పంతం రాజు, బాల్నె రవీందర్, రాజ్‌కుమార్, చిర్ర మల్లికార్జున్, గనగోని వెంకటేశ్వర్లు, గొల్లపల్లి వెంకన్న, మూల నాగరాజు, సంపత్, డిష్ వెంకన్న, ప్రవీణ్, రవిచంద్ర, గొల్లపల్లి వాసు, పన్నీరు అశోక్, ఆకుల సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.

కడియంకు మద్దతు



చిల్పూరు : మండలంలోని రాజవరం గ్రామానికి చెందిన రైతు ఉత్పత్తిదారుల సహకార సంఘం సభ్యులు బీఆర్ఎస్ పార్టీ నాయకుడు మారేపల్లి శ్యాంకుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఎమ్మెల్సీ కడియం శ్రీహరిని కలిసి మద్దతు తెలిపారు. తొలుత కడియంకు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు చెప్పారు. ఈ సందర్భంగా శ్యాంకుమార్ మాట్లాడారు. సొసైటీలోని 513 మంది సభ్యులు రానున్న ఎన్నికల్లో కడియం గెలుపునకు కృషి చేస్తారని చెప్పారు. కడియంను కలిసిన వారిలో సొసైటీ చైర్మన్ కాల్వ కృష్ణారెడ్డి, వెంకటేష్, కుమారస్వామి, రమాదేవి, రాములు, కేతమ్మ, ఐలయ్య, గట్టయ్య ఉన్నారు.

రిటైర్డ్ బీఎస్ఎన్ఎల్ డీఈ, న్యాయవాది మృతి

రఘునాథపల్లి : మండలంలోని కోమళ్ల గ్రామానికి చెందిన రిటైర్డ్ బీఎస్ఎన్ఎల్ డీఈ, హైకోర్టు న్యాయవాది బొల్లపల్లి పెద్దోల్ల వెంకటస్వామి శుక్రవారం అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఆస్పత్రిలో మృతి చెందారు. ఆయన హైకోర్టు న్యాయవాదిగా, బీఆర్ఎస్‌లో క్రియాశీల నాయకుడిగా పని చేశాడు. గ్రామ ప్రజలకు ఎనలేని సేవలు అందించారు. వెంటకస్వామి మృతితో గ్రామంలో విషాదం నెలకొంది. ఆయన నేడు అంత్యక్రియలు నిర్వహించనున్నట్టు కుటుంబసభ్యులు తెలిపారు. వెంకటస్వామి సతీమణి సరోజన శివాజీనగర్ ఎంపీటీసీగా కొనసాగుతున్నారు. మృతుడికి ఇద్దరు కూతుళ్లున్నారు. వెంకటస్వామి మృతదేహానికి పలువురు నివాళులర్పించారు.

విద్యారంగ సమస్యల పరిష్కారంలో విఫలం

జనగామ రూరల్ : విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆ సంఘం నూతన కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షులుగా నాజీయా, కార్యదర్శిగా బాలు, ఉపాధ్యక్షులుగా పల్లవి, కృష్ణవేణి, కల్పన, సహాయ కార్యదర్శిగా కమలాకర్, రోహన ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా భిక్షపతి మాట్లాడారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు అధ్వానంగా ఉన్నాయని చెప్పారు. పేద విద్యార్థులు చదువుకోవడానికి ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ అందక చదువు మానుకుంటున్నారని ఆందోళన వెలిబుచ్చారు. విద్యారంగంలోని అన్ని సమస్యలనూ పరిష్కరించడంతోపాటు ఫీజు రీయింబర్స్‌మెంట్, ఇతరత్రా బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సందీప్, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ధర్మభిక్షం

భగవద్గీతను అధ్యయనం చేయాలి



బచ్చన్నపేట : హిందువులందరూ భగవద్గీతను అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందని త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి జిల్లా అధ్యక్షుడు శ్రీనాథ్ శ్రేష్ఠి తెలిపారు. శ్రీ కృష్ణ జన్మాష్టమి ఉత్సవాల సందర్భంగా మండలంలోని రామచంద్రాపూర్, ఇటుకాలపల్లి గ్రామాల్లో శ్రీకృష్ణుని విగ్రహాన్ని శుక్రవారం ఊరేగించారు. ఈ సందర్భంగా ఉత్సవ నిర్వాహకుడు ఉపేందర్‌తో కలిసి శ్రీనాథ్ మాట్లాడారు. త్రైత భగవద్గీత నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తుందని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ సుంకె లక్ష్మి కనకయ్య, నాగిరెడ్డి రజిత వెంకట్‌రెడ్డి, కమిటీ సభ్యులు మల్లేశం, రమేష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.